# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

### ఆఫీసుల చుట్టు తిరిగేవాళ్లం..

గతంలో రిజిస్ట్రేషన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్లం. 'ధరణి' వచ్చాక పైర వీలు లేకుండా నిమిషాల్లోపే భూముల రిజిస్ట్రేషన్ అవుతున్నది. అటువంటి 'ధరణి'ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు వ్యతిరేకిస్తుంది ? మళ్లీ రైతులు దళారులు, పైర వీకారుల చుట్టూ తిరగాలెనా. కౌలు చట్టంతో పట్టాదారులకు, కౌలు రైతులకు మధ్య కొట్లాటలు అవుతాయి. 'ధరణి'ని బంగాళాఖాతంలో కలుపుతామని చెప్పే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదుందా.. సచ్చేదుందా.. వాళ్ల మాటలు మేం నమ్మం. బీఆర్ఎస్ పార్టీకే నా మద్దతు. కారు గుర్తుకే నా ఓటు.

– ముత్యాలు, ఏక్వాయిపల్లి గ్రామం, (కడ్తాల్)

### కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు వర్ణనాతీతం..

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నానా కష్టాలు పడ్డం. పగలు కొన్ని గంటలు, రాత్రి కొన్ని గంటల కరెంట్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నం. పురుగనక, బూసనక రాత్రంతా మోటర్ల కాడ పడిగాపులు కాసేది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ చీకటి బతుకులే. వ్యవసాయానికి పవరూ 10హెచ్‌పీ మోటర్లను వాడారు. అయినా ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పడి కాలిపోతయ్. అయినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానే రాదు.. సచ్చేది లేదు.. గాళ్ల మాటలు ఎందుకు నమ్ముతం. సీఎం కేసీఆర్ వెంటే ఉంటం.

– శ్రీకాంత్, షాద్‌నగర్

### కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రైతులకు తిప్పలు తప్పవు..

కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. ఆ పార్టీని నమ్ముకుంటే రైతులకు తిప్పలు తప్పవు. చక్కదనంగా సాగుతున్న 'ధరణి'ని రద్దు చేస్తామని చెప్పుడేంది.. వాళ్లను రైతులు ఆదరించరు. 'ధరణి'తో ఏండ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభించింది. భూముల వివరాలు ఆన్‌లైన్‌లో భద్రంగా ఉన్నాయి. గతంలో మాదిరిగా కౌలుదారు చట్టం, పహాణీ వ్యవస్థ తీసుకొస్తే పైరవీకారులు చేతిలో రైతులు అవస్థలు పడాల్సిందే. భూములు కౌలుకు ఇచ్చే రైతులకు సైతం తిప్పలు తప్పవు. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే రైతులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. రైతుల బాగును పట్టించుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్. రైతులమంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం.

– సామ మల్లారెడ్డి, ఎర్రోనిగూడ(షాబాద్)

# ధరణి పోర్టల్‌ను తీసేస్తే.. దళారీ వ్యవస్థ..

రంగారెడ్డి, నవంబర్ 24(నమస్తే తెలంగాణ) : 'ధరణిని రద్దు చేసి పాత పద్ధతినే తెస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతుండడం పట్ల జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునగడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు. పైరవీకారులు రాజ్యమేలుతారని, లంచావతారులు పుట్టుకొస్తారని, ఏ చిన్నపని కైనా అధికారులు తమ చుట్టూ ఏండ్ల తరబడి తిప్పుకుంటారని వాపోతున్నారు. రికార్డులు తారుమారు చేసి ఒకరికొకరికి మధ్య పంచాయతీలు పెడతారని మండిపడుతున్నారు. అలవిగాని హామీలతో తెలంగాణలో ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ కొత్త కుట్రలకు తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలది ఇష్టారాజ్యంగా ఉండి భూదందాలు సాగించేవారని,

**కాంగ్రెస్ నేతల మాటలపై అన్నదాతల కన్నెర్ర**

**లంచాలను ప్రోత్సహించేలా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక**

'ధరణి' స్థానంలో 'భూమాత' పోర్టల్‌ను తెచ్చి దోపిడీకి పాల్పడాలని చూస్తున్నారని విమర్శిస్తున్నారు. భూ హక్కుల కోసం గతంలో పడ్డ ఇబ్బందులు ఇంకా కండ్ల ముందు కదలాడుతున్నాయని, ఈసారి ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ దక్కనివ్వకుండా తరిమికొడతామని శపథం చేస్తున్నారు. ధరణిని కాంగ్రెస్ రద్దు చేయడం కాదు..తామే వారిని రద్దు చేస్తామని బాజప్తా చెబుతున్నారు.'

### 'ధరణి' తీస్తే దళారుల రాజ్యమే..

పోతురాజు రాజుగౌడ్, సాహెబ్‌గూడ(అదిబట్ల)

'ధరణి'ని తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో రెవెన్యూ వ్యవస్థ గందరగోళంగా ఉండేది. రాత్రికి రాత్రే మన పేరు మీద ఉన్న భూమి వేరొకరి పేరుమీదికి ఎక్కేది. ఎంతో మందికి గొడవలు జరిగేవి. ధరణి అమలులోకి వచ్చాక రెవెన్యూ వ్యవస్థ మారింది. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా భూములు పట్టాలవుతున్నయ్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. వాళ్ల మాటలను జనం నమ్మరు. సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. ఈసారి కూడా కారుగుర్తుకే ఓటు వేసి గెలిపించుకుంటాం.

### రెండు పంటలు పండిస్తున్నాం..

- కలమ్మ, కవాడిపల్లి (అబ్దుల్లాపూర్‌మెట్)

తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నది. బోరుల మస్తు నీళ్లున్నయ్. ఏడాదికి రెండు పంటలు పండిస్తున్నం. 50 ఏండ్లు ఏలిన కాంగ్రెస్ రైతులకు ఏమి చేయలేదు. కొత్తగా సాగుకు 3 గంటల కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్ పెడుతామనడం సిగ్గు చేటు. కాంగ్రెస్ మాయ మాటలు వింటే రైతులు కరెంట్, ఎరువులు, విత్తనాల కోసం రోడ్డెక్కాల్సిందే. ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ అధికారంలోకి రాదు. మోసపు మాటలను ఎవరూ నమ్మరు. మేమంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. కారుగుర్తుకే ఓటు వేస్తాం.

### కాంగ్రెసోళ్ల కాలంలో మస్తు కష్టాలు పడ్డాం..

- నర్సమ్మ, పెంజర్ల, (కొత్తూరు)

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మస్తు కష్టాలు పడ్డాం. కాస్తు కాలంలో ఒకరి పేరు.. పట్టా పుస్తకంలో ఒకరి పేరు.. ఏకంగా కొన్ని గంటలు, ఎకరాల కొద్దీ భూమి పక్క పట్టారుల పేరుమీదకు మారితే నానా కష్టాలు పడ్డాం. అటువంటి కాంగ్రెస్ పార్టీని మళ్ల నమ్ముతమా.. అయినా కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. మేమందుకు ఓటు వేస్తం. సీఎం కేసీఆర్ రైతులను కడుపుల పెట్టుకుని చూసుకుంటుండు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆరే కావాలి. ఈసారి కూడా కేసీఆర్ వెంటే ఉంటాం.

### మళ్లే మోసపోం..

- భాకపురం రామస్వామి అంతారం గ్రామం, (చేవెళ్ల రూరల్)

రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు. కాంగ్రెసోళ్లు చెబుతున్న మూడు గంటల కరెంట్‌తో ఏ మూల పారదు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే బోరులు నీళ్లు ఉండాలె కదా.. అందులో ఊట ఊరొద్దా.. బుద్ధి ఉండే మాట్లాడుతుండ్రా.. అవగాహన లేని మాటలు మాట్లాడితే తరిమి తరిమి కొడుతం. ఇప్పుడు రైతులు ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటున్నరు. రాత్రిళ్లు బావులకాడి పోకుండా కంటి నిండా నిద్రపోతుండ్రు.

# కాంగ్రెస్ విధానాలతో రైతులకు కష్టాలే..

## మూడు గంటల కరెంట్‌తో ముప్పు తిప్పలే..




రంగారెడ్డి, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఒకటికి రెండుసార్లు చెప్పున్నారు. గట్టిగా అడిగితే 10 హెచ్‌పీ మోటార్లు అంటూ ఏదో కహానీలు చెబుతున్నారు. అంటే..దళారుల్లాపాటు కరెంటు సరిగా ఇవ్వకుండా మనల్ని కాల్చుతు న్న కాంగ్రెస్‌కు సరిపోక..14 ఏండ్లు పోరాడి సాధించుకున్న తెలంగాణలో..పదేండ్లుగా ప్రశాంతంగా బతుకుతున్న రైతులను మళ్లా చేసేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకున్నది. ఇచ్చేది మూడు గంటలే అయితే పొద్దున ఒక గంట, సాయంత్రం ఒక గంట, రాత్రి ఒక గంట ఇస్తారేమో! అని రైతాంగం ఎద్దేవా చేస్తున్నది. ఇదే జరిగితే..పొలం తడవక పంటలు పండక కనీసం తిండి గింజలు కూడా ఎల్లని పరిస్థితి రానున్నది. మరో పక్క రైతు బంధు దుబారా అంటున్నరంటే..పెట్టుబడికి సేటు దగ్గర చేయి చాపాల్సి వస్తుందని రైతాంగం ఆందోళన చెందుతున్నది. అప్పుల కుప్పలు మళ్లీ నెత్తిమీదికి వచ్చి ఇప్పుడు పండుగలా ఉన్న వ్యవసాయం మళ్లా దండగైతదని జిల్లా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకు ఉరి తాడో..పురుగు మందో గతి అయి కుటుంబాలు ఆగమైతయని రైతులు చెబుతున్నారు. 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా వంటి వాటితో సంబురంగా బతుకుతున్న అన్నదాతల బతుకుల్లో నిప్పులు పోయాలనుకుంటున్న కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వబోమని జిల్లా రైతాంగం బాహాటంగానే చెబుతున్నది.

### మూడు గంటలొద్దు.. 24 గంటలు కావాలె..

కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంట్ ఇస్తమంటుండ్రు. ఎకరం పొలమైనా పారుతదా..? ఆ మూడు గంటల కరెంట్ మాకెందుకు, సీఎం కేసీఆర్ ఇచ్చే 24 గంటల కరెంటే మాకు కావాలె. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం కళకళలాడుతున్నది. బంగారు పంటలు పండుతున్నయ్. సీఎం కేసీఆర్ వెంటే ఉంటం. కారుగుర్తుకే ఓటు వేస్తం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. వాళ్ల మాటలు మేము నమ్మము. గతంలో కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలతో ఇనేక ఇబ్బందులు పడ్డాం. కరెంట్ పోయిందంటే వచ్చే వరకు పడిగాపులు గాసేది. వ్యవసాయంతో పాటు వుడ్‌వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నా.

– సాంబశివచారి, వుడ్‌వర్క్ (అబ్దుల్లాపూర్‌మెట్)

### కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ఆగమే..

వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటు రైతుల బతుకులు ఆగమే. ఉమ్మడి రాష్ట్రంలో రెండు, మూడు గంటలు వచ్చే కరెంట్‌తో అన్నదాతలు అవస్థలు పడ్డారు. పగలనక, రాత్రనక బావులకాడికిపోయి ఎన్నో ప్రమాదాలకు గురై మృత్యువాత పడ్డారు. రైతులు సచ్చినా కాంగ్రెస్ పట్టించుకోలేదు. మళ్లీ ఎలా ఆదరిస్తం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. మేము రానివ్వం. పదేండ్లుగా రైతులంతా సంతోషంగా వ్యవసాయం చేసుకుంటుండ్రు. సీఎం కేసీఆర్‌కే మా మద్దతు.

– గంగిడి భూపాల్‌రెడ్డి, హైతాబాద్(షాబాద్)

### కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు తెచ్చుకోము..

ఏండ్ల భూ సమస్యలకు 'ధరణి'తో పరిష్కారం లభించింది. 'ధరణి'ని రద్దు చేయాలని అంటున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు. అధికారంలోకి రాని కాంగ్రెసోళ్ల మాటలు మేమెందుకు పట్టించుకుంటం. పటేలు తీసుకొస్తా.. పట్వారీ వ్యవస్థను తీసుకొస్తా.. అని ఏ బుద్ధి ఉన్న నాయకుడు మాట్లాడడూ.. ఎవరూ వినరూ.. కాంగ్రెస్ నాయకులు మతి ఉండే మాట్లాడుతున్నారా..? సరైన అవగాహన లేని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేయాలని మాస్తున్నది. వారి కల్లబొల్లి మాటలను జనం నమ్మే పరిస్థితిలో లేరు. ధరణి వల్ల ఒకేచోట రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కావడంతో పాటు ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పింది. సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతం. కారుగుర్తుకే మా ఓటు.

– వీరారెడ్డి, బ్రహ్మణపల్లి (తుర్కయాంజాల్)

### కాంగ్రెసోళ్లు సోయిలేని మాటలు మాట్లాడుతుండ్రు..

కాంగ్రెసోళ్లు సోయిలేని మాటలు మాట్లాడుతుండ్రు.. వ్యవసాయంపై అవగాహన ఉంటే ఇలా మాట్లాడరు. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే నానా ఇబ్బందులు పడేవాళ్లం. అమ్మకందారు, కొనుగోలుదారుతో పాటు సాక్షులను తీసుకుని కిలోమీటర్ల దూరంలో ఉన్న రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి రోజంతా నిరీక్షించినా పని కాకపోయేది. మళ్లీ మరుసటి రోజు పోయేటోళ్లం. రిజిస్ట్రేషన్ ఖర్చు, తీసుకుపోయే వాళ్ల ఖర్చు తడిసి మోపెడయ్యేది. దీనికి తోడు అంతా అయ్యాక పాసు పుస్తకాలు, కాస్తు కాలమని తడిగర పనులకు వీఆర్ఏ, ఆర్ఐ, తహసీల్దార్, కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్లం. 'ధరణి' వచ్చాకే ఈ కష్టాలన్నీ తప్పినయ్. ఇటువంటి ధరణి పోర్టల్‌ను తీసేస్తామని ప్రకటిస్తున్న కాంగ్రెస్ మాటలను నమ్మం. అయినా ఆ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేది. రైతులందరూ సీఎం కేసీఆర్ వెంటే ఉంటాం. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆరే అవుతారు. కారుగుర్తుకే ఓటు వేస్తం.

–పాగాకు గోపాల్ ముద్దిన్ గ్రామం, (కడ్తాల్)

### మూడు గంటల కరెంట్‌తో మూల కూడా పారది..

గతంలో వ్యవసాయం చేయాలంటే నరకం అనుభవించేది. కరెంట్ కోతలతో సతమతమయ్యేది. రాత్రింబవళ్లు బావుల వద్దే పడుకునేది. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే 24 గంటల కరెంట్ ఇస్తుండ్రు. దీంతో వ్యవసాయానికి కరెంట్ లోటు లేకుండా పోయింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తనంటున్నడు. ఏ లెక్కన పాలం పారుతది. మూడు గంటల కరెంట్‌తో మూల కూడా పారది. భూమి విస్తీర్ణం ఎక్కువ ఉన్నా 10 హెచ్‌పీ మోటర్ అవసరం ఉండదు. వ్యవసాయంపై అవగాహన లేకుండా మాట్లాడుతుండ్రు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. బీఆర్ఎస్ పార్టీకే రైతులమంతా మద్దతు తెలుపుతం. మళ్లీ కేసీఆర్‌నే సీఎం చేసుకుంటం. రైతుల సంక్షేమాన్ని కోరే కారు గుర్తు గుర్తుకే ఓటు వేస్తం.

– గనేట్ అంతయ్య, కవాడిపల్లి (అబ్దుల్లాపూర్‌మెట్)

### కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రాత్రులు తప్పవు..

రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడం కాంగ్రెసోళ్లతోని కాదు. ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి రాత్రులు తప్పవు. బీఆర్ఎస్ పాలనలో 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో రైతులు పండుగలా వ్యవసాయం చేసుకుంటుండ్రు. 3 గంటల కరెంట్‌తో కొన్ని గంటల పాలం కూడా తడువదు. వరి పంట వేస్తే నీళ్లు ఎక్కువగా అవసరం ఉంటది. అవగాహన లేకుండా కాంగ్రెసోళ్లు మాట్లాడుతుండ్రు. ఎకరం భూమిని కూడా సాగు చేయలేము. జనరేటర్‌లు కొని వ్యవసాయం చేయలేం. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే బిచ్చగాళ్లలా మారి రైతులు ఆగమయ్యే పరిస్థితి వస్తుంది. రైతులంతా సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. కాంగ్రెసోళ్లకు ఎలా ఓటు వేస్తం. అస్సలు వేయం. బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకే ఓటు గుద్దుతం. కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలె. మాకు రోజంతా కరెంటు రావాలె. ఇదే మా కోరిక.

– కందాళ బలదేవరెడ్డి, కొహెడ(తుర్కయంజాల్)